క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్నూర్: మద్నూర్, డోంగ్లీ మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వర కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో ఏఈ అరవింద్ తెలిపారు. మద్నూర్ ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



పిట్లం: మండలంలోని కంభాపూర్‌లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ కవిత, సర్పంచ్ కవిత పాటిల్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ రూ. 20 లక్షలతో పంచాయతీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేష్, ఎంపీటీసీ రాజు, ఉప సర్పంచ్ భూమవ్వ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి



సదాశివనగర్: పద్మశాలి కులస్తులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు బిట్ల శంకర్ పేర్కొన్నారు. ఆదివారం సదాశివనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పద్మశాలీలు సభ్యత్వం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చౌకి నాగరాజు, మామిడాల శ్రీనివాస్, బండ్ల గణేశ్, కావేరి నారాయణ పాల్గొన్నారు.

మట్టి స్నానం ఎంతో ప్రయోజనం



కామారెడ్డి టౌన్: కామారెడ్డి పెద్ద చెరువు వద్ద కొక్కొండ రాములు ఆధ్వర్యంలో ఆదివారం మట్టి స్నానాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మట్టి స్నానానికి సంబంధించిన లేపనం 21 రకాల వనమూలికలు, ఔషధాలతో తయారు చేసినట్లు వెల్లడించారు. మట్టి స్నానం వల్ల శరీరానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.

ఐఐటీ ఫెస్ట్‌లో ప్రతిభ



భిక్కనూరు: ఉత్తరప్రదేశ్‌లోని పాట్నా ఐఐటీలో ఆదివారం నిర్వహించిన ఫెస్ట్‌లో భిక్కనూరుకు చెందిన విద్యార్థిని గజ్జె శ్రీలేఖ ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా శ్రీలేఖకు జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. భిక్కనూరుకు చెందిన సీనియర్ న్యాయవాది గజ్జె భిక్షపతి కుమార్తె 2019లో పాట్నా ఐఐటీలో సీటు సాధించిన విషయం తెలిసిందే.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాన్సువాడ రూరల్: మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ వెంకట రమణారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌గౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన శివనామ సప్తాహం

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలోని లింగమయ్య గుట్టపైన అమృతేశ్వర ఆలయం వద్ద రెండో రోజు ఆదివారం అఖండ శివనామ సప్తాహం కార్యక్రమం కొనసాగింది. కామప్ప మహరాజ్ కీర్తనకార్‌గా వ్యవహరించగా, జగద్గురు ఆచార్య మదన్‌జీ మహరాజ్ భక్తులకు ప్రవచనం చేశారు.

రోడ్లపైనే ధాన్యం రాశులు..

- కల్లాలు లేక ఇబ్బందులు
- నత్తనడకన కొనుగోలు
- రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసుల హెచ్చరికలు



బాన్సువాడ -గాంధారి ప్రధాన రహదారిపై ఉన్న ధాన్యం రాశులు

బాన్సువాడ రూరల్: ధాన్యాన్ని ఆరబోసేందుకు కల్లాలు, ప్లాట్‌ఫారాలు లేకపోవడంతో రైతులు రహదారులనే ప్లాట్‌ఫారాలుగా వినియోగిస్తున్నారు. మరోవైపు కొనుగోళ్లు కూడా నత్తనడకన సాగుతండటంతో తప్పని పరిస్థితుల్లో ధాన్యం విక్రయించే వరకు రోడ్లపైనే ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆరబోసేందుకు గ్రామాల్లో ఖాళీ స్థలాలు లేకపోవడంతో రహదారులను ధాన్యం రాశులతో నింపేస్తున్నారు. 25 శాతానికి మించి రోడ్డును ఆక్రమించరాదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నా తప్పని పరిస్థితుల్లో రైతులు 75 శాతంపైగా రోడ్డుపై ధాన్యాన్ని ఉంచుతున్నారు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బాన్సువాడ -గాంధారి, జక్కల్‌దాని తండా నుంచి దుర్కి, బాన్సువాడ- బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ- ఎల్లారెడ్డి ప్రధాన రహదారులపై దారి పొడవునా ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా పలు సమస్యలతో కాంటా నత్తనడకన సాగుతోంది. దీంతో రోజుల తరబడి రాశులు మాత్రం తరగడం లేదు. ధాన్యం ఆరబోసిన రోడ్లపై రాళ్లు అడ్డంగా ఉంచడం వల్ల రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే వాతావరణంలో మార్పుతో పలుచోట్ల వర్షాలు కురవడం వల్ల ఏమి చేయాలో దిక్కుతోచక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా పంటపొలాల వద్ద పంట నూర్పిడి, పంట ఉత్పత్తులు ఆరబెట్టుకోవడం కోసం ప్రభుత్వం కల్లాలు నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. పలువురు రైతులు తమ పొలాల వద్ద కల్లాలు నిర్మించుకున్నారు. కాని గత ఏడాది నుంచి కేంద్రం ప్రభుత్వం ఉపాధిహామీ పథకం నుంచి కల్లాల నిర్మాణాన్ని తొలగించడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

> **రోడ్లపై రాళ్లు అడ్డుగా ఉంచితే కేసు**
>
> రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడం నేరం. ధాన్యం, మొక్కజొన్న రాశులకు అడ్డంగా రోడ్డుపై రాళ్లు అడ్డుగా ఉంచడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకు రాళ్లు అడ్డుగా ఉంచిన రైతులను బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తాం.
>
> – మహేందర్‌రెడ్డి, సీఐ, బాన్సువాడ

కాంగ్రెస్ నేతలు రాజకీయ అజ్ఞానులు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీబీపేట: ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌పై కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదని, ఆ పార్టీ నేతలు రాజకీయ అజ్ఞానులుగా తయారయ్యారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చెల్లాపురం వెంకట్‌గౌడ్ అన్నారు. ఆదివారం బీబీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ బీబీపేట మండలాభివృద్ధితో పాటు కామారెడ్డి అభివృద్ధి కేవలం గంప గోవర్ధన్‌తోనే సాధ్యమైందన్నారు. షబ్బీర్ అలీ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, లేకుంటే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

ఈటల దిష్టిబొమ్మ దహనం



ఎల్లారెడ్డిలో ఈటల రాజేందర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



సదాశివనగర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై హుజూరాబాద్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను వెనుక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డిలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఈటల దిష్టిబొమ్మను దహనం చేశారు.

సదాశివనగర్: కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, మండల యూత్ అధ్యక్షుడు కోతి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన్న, జనగామ రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలకేంద్రం గోపాల్‌పేటలో కాంగ్రెస్ నేతలు ఈటెల రాజేందర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట ఉప సర్పంచ్ దుర్గేష్, నాయకులు రాకేష్, ఇమామ్, జాంగీర్, విక్రమ్, అమీరుద్దీన్ పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో..

యోగాతో రోగాలు దూరం



వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్: యోగా, ధ్యానంతో రోగాలు దూరం అవుతాయని పలువురు పేర్కొన్నారు. మనిషి శారీరక, మానసిక సమతౌల్యతకు యోగా, ధ్యానం మించింది ఏదీ లేదని ఆదివారం కామారెడ్డి పతంజలి యోగా రోటరీ క్లబ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ నాయకులు హరిస్మరణ్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జి.అంజయ్య గుప్తా, రాంరెడ్డి, సత్యం, వెంకటస్వామి, శకుంతల, శేఖర్, రమేష్, ఎ.జగదీష్, మానిక్‌రావు, అంతిరెడ్డి, బాల్‌కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం..

- పద్మశాలి సంఘం కార్యవర్గం ఏర్పాటు



కొట్టాలగడ్డ పద్మశాలి సంఘం కార్యవర్గం సభ్యులు

దోమకొండ: మండల కేంద్రంలోని కొట్టాలగడ్డ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కన్న దామోదర్, ఉపాధ్యక్షులుగా బల్ల నందు, గుడ్ల విజయ్, ప్రధాన కార్యదర్శిగా సబ్బని జగదీష్‌ను ఎన్నుకున్నారు. ఉప కార్యదర్శులుగా నాగుల సురేష్, ఎల్దొండ హరిశంకర్, కోశాధికారిగా సబ్బని ప్రవీన్, సంయుక్త కార్యదర్శిగా సబ్బని ప్రేంకుమార్, నాగుల రాంచంద్రం, సలహాదారులుగా ఎల్దొండ రవి, సత్యనారాయణ ప్రసాద్, సుదర్శన్, దశరథం, లక్ష్మీకాంతం ఎన్నికయ్యారు.

- చిట్టిపురెడ్డి సంఘం..



శ్రీనివాస్ రెడ్డి

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామంలో చిట్టిపురెడ్డి సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంపల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా దుబ్బాక నర్సారెడ్డి, కోశాధికారిగా మోసర్ల మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గంగసాని నర్సారెడ్డి, సలహాదారులుగా సత్యనారాయణ రెడ్డి, సాగర్ రెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, బాల్‌రెడ్డి, తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు.

సంక్షిప్తం

ఆర్థిక సహాయం



నిజాంసాగర్: మండలంలోని నల్లగుట్ట తండాకు చెందిన ధరావత్ సరిచెంద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో డీఎస్ఆర్ పౌండేషన్ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఇద్దరు పిల్లల చదువుల కోసం తన వంతు సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

నేడు కుస్తీ పోటీలు

నిజాంసాగర్: మండలంలోని మహమ్మద్‌నగర్ సోమవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ దఫేదార్ బాలమణి తెలిపారు. ఊర పండుగ ఉత్సవాల్లో భాగంగా పోటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు.

మద్నూర్‌లో బలగం సినిమా ప్రదర్శన

మద్నూర్: మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో ఆదివారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. తెలంగాణ యాస, బాషా, కట్టుబాట్లు, కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయతలు, విలువలు సినిమాలో చూపించారని పలువురు పేర్కొన్నారు. బలగం సినిమాను ప్రతి ఒక్కరు చూడాలనే ఉద్దేశంతోనే చిత్రాన్ని ప్రదర్శించినట్లు సర్పంచ్ దరాస్‌వార్ సురేశ్ పేర్కొన్నారు.

వానరాలకు నీటి కష్టాలు

మద్నూర్: అటవీ ప్రాంతంలో నీరు దొరకక పోవడంతో కోతులు, కొండ ముచ్చులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తాగునీటి కోసం అవి అడవుల్లో నుంచి ఆదివారం మద్నూర్‌కు వచ్చి పలు కాలనీల్లో తిరగడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

దోమకొండ: మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తీగల నాగభూషణం గౌడ్ తెలిపారు. మంగళవారం గణపతిపూజ పుణ్యవచనం, అమ్మవారికి అభిషేకం, 25న రేణుకా ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణం, బోనాల సమర్పణ, 26న తిరుగు బోనాలు, పుట్ట ఎల్లమ్మ వద్ద పూజలు నిర్వహిస్తామన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం అందజేత



పిట్లం: మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయ అభివృద్ధికి పిట్లంకు చెందిన వ్యాపారవేత్త బొడ్ల శివకుమార్, బాన్సువాడకు చెందిన నరసింహాచారి, శ్రీకాంత్ స్రవంతి విరాళాన్ని ఆలయ నిర్వాహకులు తేజ స్వామికు అందజేశారు. అనంతరం వారు ఆలయంలో పూజలు నిర్వహించారు.

సమావేశానికి తరలిరండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

సదాశివనగర్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోరారు. ఆదివారం మండలంలోని పద్మాజివాడి రైతు వేదికలో మండల స్థాయి ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కమిలి నర్సింలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు భూంరెడ్డి, జిల్లా కో–ఆప్షన్ మెంబర్ మోహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించాలి

రుద్రూర్: అర్హులైన నిరుపేదలందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్న పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేయాలని ప్రగతి శీల మహిళా సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. మోస్రా మండలం తిమ్మాపూర్‌లో ఆదివారం బోధన్ డివిజన్ కమిటీ ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి, సంతకాల సేకరణ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కంట్రోల్ షాపుల ద్వారా రేషన్ బి య్యం ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు కిలోలు మొత్తం 10 కిలోల స న్న బియ్యం ఇవ్వాలని, అలాగే 12 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగ తిశీల మహిళ సంఘం బోధన్ డివిజన్ నాయకురాలు బి. నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోస పోవద్దు

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం సందర్భంగా ప్రజాప్రతినిధుల వెల్లడి



కుర్తిలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న సహకార సంఘం చైర్మన్ శపథంరెడ్డి



బ్రాహ్మణపల్లిలో డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి..

ఎల్లారెడ్డిరూరల్: రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ఆదివారం మత్తమాల సొసైటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, మత్తమాల, రుద్రారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల సర్పంచులు అశోక్‌రెడ్డి, సత్తయ్య, కార్యదర్శి పెంటయ్య పాల్గొన్నారు.

పిట్లం: మండలంలోని కుర్తి గ్రామంలో సహకార సంఘం చైర్మన్ శపథంరెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని ఒంటర్‌పల్లి, లింగంపేటలో సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, సీఈవో సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిపేట, గండిమాసానిపేట గ్రామాల్లో సొసైటీ చైర్మెన్ నర్సింలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, కార్యదర్శి విశ్వనాథం పాల్గొన్నారు.



లింగారెడ్డిపేటలో సొసైటీ చైర్మెన్ నర్సింలు..



లింగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ దేవేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

గాంధారి: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో ఆదివారం పోతంగల్ కలాన్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం మండలంలోని పోతంగల్ కలాన్, వెంకటాపూర్ తండా, చద్మల్, చద్మల్ తండా, బీర్మల్ తండాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. వెంకటాపూర్ తండాకు చెందిన ట్రాన్స్‌కో ఉద్యోగి మంగళ్ చంద్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంటన ఎంపీపీ రాధాబలరామ్ నాయక్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, మాజీ జెడ్పీటీసీ తానాజీరావు తదితరులు ఉన్నారు.

7న హైదరాబాద్‌లో బీఎస్పీ సభ



సమావేశం అనంతరం మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

కామారెడ్డి అర్బన్: బీఎస్పీ సమావేశం వచ్చే నెల 7న హైదరాబాద్‌లో సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ వెల్లడించారు. సమావేశానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరవుతున్న సందర్భంగా జన సమీకరణ తదితర అంశాలపై చర్చించేందుకు ఆదివారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన ఆ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 1,500 మంది సమావేశానికి హాజరయ్యే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బీమరి భాస్కర్ ముదిరాజ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, హరిలాల్‌నాయక్, వసంత, తమ్మిడి స్వామి, శ్రీధర్‌రెడ్డి, దయానంద్, రాజు, అరవింద్, జ్ఞానప్రకాష్, లలిత, సమంత, నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

విశ్వగురువు బసవేశ్వరుడు



బాన్సువాడ మున్సిపల్ ఆఫీస్‌లో బసవేశ్వర చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న సిబ్బంది



బీర్కూర్‌లో లింగాయత్‌ల అధ్వర్యంలో..



ఇబ్రహీంపేట్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: విశ్వగురువు బసవేశ్వరుడు అని పలువురు పేర్కొన్నారు. బసవేశ్వరుడి జయంతి కార్యక్రమం బాన్సువాడ, బీర్కూర్, పిట్లం, ఎల్లారెడ్డి, తాడ్వాయి, సదాశివనగర్, నిజాంసాగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్‌ల గురువు సంత్ శ్రీ బసవేశ్వరుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాన్సువాడలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు డిగంబర్ పేర్కొన్నారు.



నిజాంసాగర్ మండలం గున్కుల్‌లో..



సదాశివనగర్‌లో..



ఎల్లారెడ్డిలో వీరశైవ లింగాయతులు..



తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో..